Regd. No. H/NL 14 పడిప్రతి 40 పైసలు శుక్రవారం 15-11-74

"ఆల్‌విటాల్"
నరముల పటుత్వము, రక్తపుష్టి దీర్ఘశక్తి కలిగించి నూతనతేజస్సు నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.
వి. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 46

అన్ని రకములైన ఫ్యాన్సీవస్తువులకు
సందర్శించండి
ఉమామందిర్
ఫ్యాన్సీస్
ట్రంకురోడ్డు
నెల్లూరు

# సుప్రీంకోర్టు కెక్కిన మైపాడు కేసు!

## పూర్ణచంద్రరావు, మనోహరంల అప్పీలు-జామీనుమీద విడుదలకు ఉత్తరువు

( ఢిల్లీ వర్తమానం )

కళ, చంద్రికారాణులహత్యానేరందివరి మట్టానికొచ్చింది; జిల్లాకోర్టులో నిర్దోషులుగా వదలబడి, హైకోర్టుచే ఐదేసి సంవత్సరాల వంతున శిక్షలు విధించబడిన కొడాలి పూర్ణచంద్రరావు, బి మనోహరంలకు అప్పీలుచేసుకోడానికి అనుమతిస్తూ, తగిన జామీనుతో వారిని జెయిల్ మీద విడుదల చేయవలసిందిగా జిల్లాకోర్టును కోరుతూ సుప్రీంకోర్టు 14 తేది ఉత్తరువు చేసింది.

సుప్రీంకోర్టులో ముద్దయిల తరఫున న్యాయవాదులుగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ పి బసిరెడ్డి, శ్రీ నరసింహం గారలు హాజరయ్యారు.

కుట్ర, అపహరణ, రేప్, మర్డరు నేరాలక్రింద తమను నిర్దోషులుగా భావించిన హైకోర్టు, ఇం. పి. కో. 201, 218, 468 తో కలిపి 34 సెక్షన్లక్రింద శిక్ష విధించడంలో తప్పు చేసిందనేది సుప్రీంకోర్టు అప్పీలుకు ముద్దయిలు చూపిన కారణం.

నెల్లూరు అడిషనల్ జిల్లాజడ్జి వీటిని అసలు హత్యలుగానే పరిగణించలేదు. ఆత్మహత్యలనిభావిస్తే, సాక్ష్యాన్ని మాఫీ చేయడం వగైరానేరాలప్రశ్నే ఉదయించదంటూ కేసును త్రోసివేశారు. తీర్పువిని వ్యక్తులు నిర్ఘాంతపోయారు! ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలుచేసింది. కళ, చంద్రికారాణులది హత్యేనని అభిప్రాయపడుతూ, ఆ హత్యలు ఈ యిద్దరు ముద్దయిలు చేశారనడానికి సాక్ష్యాధారంలేదని చెబుతూ; హత్యానేరానికి సంబంధించిన సాక్ష్యాన్ని మాఫీ చేశారు కనుక ఐ. పి. సి. 201 సెక్షన్ క్రింద; సూతలపాటి సుబ్బారావు అనే బోగస్ వ్యక్తిని, విజయ, నిర్మల అనే మాలక్కి వ్యక్తులను సృష్టించి, కళ, చంద్రికారాణులను విజయ నిర్మలలవనే కథను సృష్టించి తప్పుడుగా శవ పంచాయితీ నామా తయారుచేసిన నేరానికి ఐ. పి. సి. 218 సెక్షన్ క్రింద; తప్పుడురికార్డు సృష్టించినందుకు ఐ పి సి. 468 సెక్షన్ క్రింద శిక్షలు విధిస్తూ తీర్పు చెప్పింది. హైకోర్టు న్యాయం చేసిందని, నిజాన్ని గుర్తించిందని ప్రజలు సంతోషించారు, నిట్టూర్పు విడిచారు.

కళ, చంద్రికారాణులు అదృశ్యమై, వారిశవాలు మైపాడు తీరంలో తేలింది 1971 జూలై 6 తేది. అంటే సంవత్సరాలు మాసాలు దాటిందన్నమాట. కేసున్యాయానికి వేస్తు అడిషనల్ జిల్లాజడ్జి తీర్పు యిచ్చింది

— 7 వ పేజీలో

నమ్మకకు, నాణ్యతకు, మైలేజికి
100% గ్యారంటీ!
నెల్లూరులో శాస్త్రీయంగా రిట్రెడ్ చేయు ఏకైక సంస్థ!

నెల్లూరు రిట్రెడింగ్ కంపెని
ఫ్యాక్టరీ
షో రూమ్

# గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

## మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?



### అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!


గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు.


ఇందెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృథాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు. ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృథాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృఢమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి:
పిటిలోని నత్రజనిలో కొంత భాగం ముందుగ నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి:
గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.




మిరప జొన్న

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

వేనుకు వేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

AIYARS-CF. 427 TL


ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

# మేము-మీరు [2-వ పేజీ తరువాత]

బంపుడు. (నేను) కృత ఈ నెల 22, 28 తేదులవరకు నుండును. వేంకటగిరి సంస్థానము వారు ప్రకటించిన వెలుగోటి వంశ చరిత్ర...ద్వ్యకావ్యముగూడ నాకొక ప్రతిని వి పీ గా బంపుడు.

...70 వ సంవత్స ఇట్లు.
...న్నవి భవద్విధేయుడు
కందుకూరి వీరేశలింగము."

ఈ లేఖ వెనుక 'పై రెండు పుస్తకము లన్నూ వారికివ్వనదిలేదు' - అని చెప్పి లేఖా గ్రంథాలయ పండితుడు నోట్ వ్రాసి వున్నారు. దురదృష్టవశాత్తు రమాపతిరావు గారు ప్రచురించిన పంతులుగారి లేఖల్లో ఇది చేరలేదు.

ఆనాటి సంస్థాన ప్రభులెవరో, స్థితి గతులేమిటో పరిగణించకుండానే రామ కృష్ణగారు "...పంతులుగారికి వెంకటగిరి రాజా గారు తమ గ్రంథాలయంలోని గ్రంథాలు చూడ్డానికి అనుమతి ఎందుకు నిరాకరించారో ఊహించడం కష్టంగా వుంది"న్నారు. ఆనాటి వెంకటగిరి సంస్థాన వ్యవహారాలు తెలిస్తే అట్లా ఎందుకు జరిగిందీ ఊహించడం సులువుగా వుండేది.

వెంకటగిరి సంస్థానాధిపతులందరిలో సర్వజ్ఞకుమార యాచమనాయుడు(27తరం), ఆయన కుమారుడు రాజగోపాలకృష్ణ యాచేంద్రుడు (28 వ తరం) గొప్ప సాహిత్య పోషకులు. రాజగోపాలకృష్ణ యాచేంద్రుడు 1916 జులై 23 తేదిన వేటలో ప్రమాదవశాత్తు తూటాతగిలి మరణించాడు. తర్వాత ఆయన కుమారుడు గోవిందకృష్ణయాచేంద్రుడు సంస్థానాధిపతి అయ్యాడు. నా పరిశీలనలో ఈ ప్రభువు కవులను, పండితులను ఆదరించినట్లెక్కడా ఏ ఆధారమూ కన్పించలేదు. ఆయన పేప భాషల్లో పాశ్చాత్య పద్ధతులననుసరించడమేగాక, సహవాసాలుకూడా విదేశీయులతోనే! నిజానికి సంస్థానపాలన బాధ్యతను ఆయన కుమారుడే చూచుకునేవాడు.

ఈ పరిస్థితుల్లో, సాహిత్యవాసన పొత్తుగాలేని ఈ ప్రభువుకు వీరేశలింగం పంతులుగారి జాబు సంగతి విన్నవించి వుంటారు; ఆయన నిర్లేదని చెప్పివుంటారు. 'అయ్యా, నా పేరు మీకు జ్ఞప్తియందుండ వచ్చును. నేను చెన్నపట్టణము నందుండి నప్పుడు మనకు కొన్ని యుత్తర ప్రత్యుత్తరములు జరిగినవి' - పంతులుగారి ఈ వాక్యాలు కూడా నా ఊహనే బలపరుస్తున్నాయి. పంతులుగారు మద్రాసులో వున్నకాలం ఎప్పుడో. కానీ, పండితులతో నిరంతరం ఉత్తర ప్రత్యుత్తరాలు, సాహిత్య గోష్ఠులు జరిపినవాడు నిస్సందేహంగా రా. గో. యాచేంద్రుడే. ఇందుకు అముద్రిత గ్రంథ చింతామణి ప్రబల సాక్ష్యం. ఆయన్నే వీరేశలింగంగారు గ్రంథాలు అర్థించి వుంటారు. కానీ అప్పటికి 11 నెలల క్రితమే ఆ సాహిత్య పోషకుడు దివంగతుడయ్యాడన్న విషయం పంతులుగారికి తెలిసివుండకపోవచ్చు. లేదా ఆ సంగతి ఆయన స్మరణలో వుండివుండకపోవచ్చు.

ఈ ఊహకు బలమిచ్చే ఒకటిరెండంశాలున్నాయి. రా. గో. యాచేంద్రుడు వెల్లాల సదాశివశాస్త్రి, అవధానం శేషశాస్త్రుల చేత 'వెలుగోటివారి వంశచరిత్ర' వ్రాయించాడు; అది 1910 లో అచ్చయింది. 1911 లో పునర్ముద్రితమై విస్తృతప్రచారం పొందింది. చిలుకూరి వీరభద్రరావుగారు తమ ఆంధ్రుల చరిత్రలో దీనిలోని కొన్ని అంశాలను-ముఖ్యంగా వెలమల పుట్టుకను గూర్చి కొన్ని ఖండనలు-చేశారు. రా. గో. యాచేంద్రుడు వెనువెంటనే సదాశివశాస్త్రి చేత చిలుకూరి వారి వ్రాతలను ఖండించే 'ఆంధ్ర చరిత్ర విమర్శన'మనే గ్రంథాన్ని వ్రాయించాడు; కోరినవారికి ఉచితంగా పంపే ఏర్పాటు చేయించాడు. తిరుమల సెట్టి జగన్నాథమనే ఆస్థాన పండితునికి ప్రత్యేకంగా ఈ గ్రంథం పంపకంచేసే బాధ్యత అప్పజెప్పినట్లు 'ఆంధ్ర చరిత్ర విమర్శనము' ప్రకటనల్లో వుంది. కందుకూరి వారు కోరింది ఈ గ్రంథాన్నే. ఐతే ఆనాటికి రా. గో. యాచేంద్రుడు సజీవుడైవుంటే నిరాకరించివుండేవాడుకాదు. చివరికి, ఉచితంగా వస్తుందనే కుతూహలంకొద్దీ హైస్కూలు పిల్లలు జాబులు వ్రాసినా పంపేవారు. సంస్థాన గ్రంథాలయంలో కన్పించిన లేఖల్లో ఈ గ్రంథం కోరుతూ వ్రాసినవి వందలసంఖ్యలో వున్నాయి. సంస్థాన పరిపాలనపై ఆసక్తి, గ్రంథాలయం బాగోగులు పరిశీలించే ఓపికలేని గోవిందకృష్ణయాచేంద్రుడు కాబట్టి, పంతులుగారికా పుస్తకం పంపక్కర్లేదని చెప్పి వుంటాడేతప్ప మరొక కారణమైవుండదని నాభావన. పంతులుగారికీ, ఈయనకూ ఎట్టి సిద్ధాంతపరమైన, లేదామరోవిధమైనసంఘర్షణ,విరోధం సంభవించడానికవకాశాల్లేవు.

పోతే రామకృష్ణగారు దీన్ని పంతులుగారి జాతీయవాదంతోముడివేసి, 'వీరేశలింగం అంతటి 'వీర' జాతీయువాది కాడు' -అనడం అసందర్భం. జాతీయవాదానికి, ఈ సంఘటనకు ఏ సంబంధమూ లేదు.

—డాక్టర్ కాళిదాసు పురుషోత్తం
ఎం.ఎ., పిహెచ్.డి.

నెల్లూరు

టెలిగ్రామ్స్ : మిల్స్
ఆఫీసు : 249
ఫోన్లు మిల్ : 1249
రెసిడెన్సు : 792

## రైతులకు శుభవార్త

★

వేరుశనగకాయ, పత్తిగింజ సరసమైన ధరలకు విక్రయించబడును.
రైతులు ఈ అవకాశమును వినియోగించుకొని మాకు తోడ్పడ ప్రార్థన.

★

## శివశంకర ఆయిలు మిల్

పాదర్తి ముత్యాలు అండ్ కో.,
వేరుశనగనూనె, ఆయిల్ కేక్ ఉత్పత్తిదారులు
కొబ్బరినూనె, ఆముదం విక్రేతలు.
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2.

## గొప్ప తగ్గింపు ధరలు

మంచి అవకాశం త్వరపడండి
అన్ని రకముల డి.సి.యం. వస్త్రములపై

10% తగ్గింపు

2-11-74 నుండి 30-11-74 తేది వరకు మాత్రమే
టెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్, అందమైన చీరలు, టవల్సు, కాటన్‌కోటింగ్స్, షర్టింగ్స్, డ్రెస్ మెటీరియల్స్ ఎన్నోరకములు గలవు

డి. సి. యం. షో రూం
ట్రంకురోడ్డు — నెల్లూరు
Phone : 1204

JIYAJEE FABRICS

## ప్రత్యేక తగ్గింపు ధరలు

1-11-74 నుండి 30-11-74 వరకు
అన్నిరకముల వస్త్రములపై

10% తగ్గింపు

జియాజి సూటింగ్స్, షర్టింగ్సు, డ్రస్ మెటీరియల్స్
అధునాతనమైన చీరలు ఎన్నోరకములుగలవు.

జియాజి సూటింగ్
టియారా (స్త్రీల ప్రత్యేక సెక్షన్)
ట్రంకురోడ్డు - నెల్లూరు.
Phone: 1204

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P